ప్రజాశక్తి

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

డిఎస్‌సి నోటిఫికేషన్‌ను సవరించాలి : యుటిఎఫ్

వార్త 2లో

అప్రెంటిస్ వ్యవస్థ జిఒ 56 రద్దు చేసి డిఎస్‌సి నోటిఫికేషన్‌ను సవరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం యుటిఎఫ్ ఆధ్వర్యాన విజయవాడలో జిఒ కాపీలను దహనం చేస్తున్న నాయకులు

ఎత్తులు...పైఎత్తులు

- పావులు కదుపుతున్న వైసిపి, టిడిపి
- గుడివాడ, గన్నవరంపై కొడాలి, వంశీతో సిఎం భేటీ
- టిడిపి, జనసేన మధ్య తేలని సీట్ల పంచాయితీ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే రాజకీయ వేడి మొదలైంది. ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఐ ప్యాక్ సర్వేలను ఆధారం చేసుకుని అధికార వైసిపి ఇప్పటికే జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకుగాను నాలుగు స్థానాలకు ఇన్చార్జులను ప్రకటించింది. ఇంకా మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు గుడివాడ, గన్నవరం, పామర్రు అసెంబ్లీ స్థానాలకు ఇన్చార్జులను నియమించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. కానీ టిడిపి, జనసేన మధ్య ఇంకా సీట్ల పంచాయితీ తేలకపోవడంతో ఆయా పార్టీల శ్రేణులు గందరగోళానికి గురవుతున్నారు. జిల్లాలో జనసేనకు కేటాయించే సీట్లపైన స్పష్టత రాకపోవడం అవనిగడ్డ, పెడనల్లోని టిడిపి శ్రేణులు అయోమయానికి గురవుతున్నాయి.

గుడివాడ, గన్నవరంపై ప్రత్యేక వ్యూహం

గుడివాడ ఎంఎల్ఎ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని వంశీ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కొడాలి నాని గుడివాడ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగు పర్యాయాలు వరుసగా విజయాలు సాధించారు. గన్నవరం అసెంబ్లీ స్థానం నుంచి వైసిపి ఎదురుగాలిలోనూ గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా వంశీ గెలుపొందారు. ఆతర్వాత ఆయన వైసిపికి అనుకూలంగా ఉంటున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడంలో ఈ ఇద్దరు నాయకులు ముందు వరుసలో నిలిచారు. ప్రత్యేకంగా ఈ ఇద్దరి నాయకులను ఓడించడానికి టిడిపి వ్యూహ రచన చేసింది. ఆర్థికంగా, సామాజికంగా బలమైన అభ్యర్థులను ఈ రెండు చోట్లా రంగంలోకి దించింది. గుడివాడలో ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము, గన్నవరంలో వైసిపి నుండి టిడిపిలో చేరిన మరో ఎన్ఆర్ఐ యార్లగడ్డ వెంకట్రావు టిడిపి తరపున ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే ఈ రెండు నియోజకవర్గాల్లో రోజువారీగా నేతలు లక్షలాది రూపాయాలు ఖర్చు చేస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలను కైవసం చేసుకునేందుకు వైసిపి కూడా వ్యూహరచన చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నియోజకవర్గాల ఎంఎల్ఎలు వంశీ, నానిలతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్వయంగా చర్చలు జరిపారు.

ఆర్థికంగా బలమైన ఇరువురు ఎన్ఆర్ఐలను ఎదుర్కొని గెలవడానికి ఆయా నియోజకవర్గాల్లో నేతలు అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ నుంచి నేతలకు అవసరమైన సాయం గురించి సిఎం జగన్ వారితో చర్చించినట్లు తెలిసింది. దీనికితోడు మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి ఇటీవల వైసిపికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. ఈ నేపథ్యంలో వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించిన అవనిగడ్డ సిట్టింగ్ ఎంఎల్ఎ సంహాద్రి రమేష్‌బాబుకు సహకరించాలని సూచించినట్లు తెలిసింది.

టిడిపికి జనసేనతో పొత్తు పంచాయితీ

టిడిపి గుడివాడ అభ్యర్థిగా వెనిగండ్ల రాము, గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు, పామర్రు అభ్యర్థిగా వర్ల కుమార్‌రాజా, మచిలీపట్నం అభ్యర్థిగా కొల్లు రవీంద్ర పేర్లు ఖరారైనట్లు టిడిపిలో చర్చసాగుతోంది. పెనమలూరు అభ్యర్థిగా బోడే ప్రసాద్ పేరు వినిపిస్తోంది. తాజాగా మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ కూడా ఈ సీటును ఆసిస్తున్నారనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఎన్నికల పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించే అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను అధిష్టానం తేల్చాల్సి ఉంది. జనసేనకు గత ఎన్నికల్లో అవనిగడ్డ, పెడన అసెంబ్లీ నియోజకవర్గాల్లో గణనీయమైన ఓట్లు వచ్చాయి. ఈనేపథ్యంలో మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు ఈ రెండు అసెంబ్లీ సీట్లను జనసేనకు కేటాయించాలని ఆపార్టీ అధిష్టానం కోరుతున్నట్లు తెలుస్తోంది. టిడిపి నుండి గతంలో మచిలీపట్నం ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన కొనకళ్ల నారాయణతోపాటు అవనిగడ్డ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్, పెడన అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్‌లకు టికెట్ల కేటాయింపుపై ఆ పార్టీ నుండి ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల్లోని టిడిపి, జనసేన పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది.

టెన్త్ పరీక్షలకు 178 కేంద్రాలు

- హాజరుకానున్న 33,007 మంది విద్యార్థులు
- 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా విద్యాశాఖా సహాయ సంచాలకులు కెఎన్వి కుమార్ ఎస్ఎస్‌సి మార్చి 2024 పరీక్షలకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. జిల్లాలో 10 వ తరగతి పరీక్షలకు మొత్తం 33,007 మంది హాజరుకానున్నారని, వీరిలో 17,414 మంది బాలురు, 15,593 మంది బాలికలు ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులు 28,190 మంది, ప్రైవేట్ విద్యార్థినీ విద్యార్థులు 4,817 మంది ఉన్నారని తెలిపారు. మొత్తం 33,007 మంది హాజరు కానున్నారని తెలిపారు. జిల్లాలో 178 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 178 మంది చీఫ్ సూపరిండెంటెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులను, 1,475 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులను 8.45 గంటలకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామన్నారు. ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతిలేదని పేర్కొన్నారు. ఈసమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సి నియోజకవర్గాలపై దృష్టి

- తిరువూరుకు టిడిపిలో త్రిముఖ పోటీ
- ఇప్పటికే వైసిపి ఇన్చార్జిగా నల్లగట్ల స్వామిదాసు ఖరారు
- నందిగామలో పాతవారేనా ?

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్‌టిఆర్ జిల్లాలోని రెండు ఎస్‌సి నియోజకవర్గాలపై వైసిపి, టిడిపిలు దృష్టి కేంద్రీకరించాయి. తిరువూరు వైసిపి అభ్యర్థి ఖరారయ్యారు. అయితే ఇక్కడ టిడిపి అభ్యర్థిత్వానికి ముగ్గురు పోటీ పడుతున్నారు. నందిగామలో రెండు పార్టీల అభ్యర్థులూ ఇంకా ఖరారు కాలేదు. దీంతో నందిగామలో ఎవరికి టికెట్లు దక్కుతాయనేది ఆసక్తిగా మారింది. ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తుది జాబితాలో ఎవరికి చోటు దక్కుతుందోనని ఆయా పార్టీల శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరుతోపాటు విజయవాడ పశ్చిమ, తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాలు దీని పరిధిలో ఉన్నాయి. వీటిలో నందిగామ, తిరువూరు నియోజకవర్గాలు ఎస్‌సి సామాజిక వర్గాలకు కేటాయించిన విషయం తెలిసిందే. తిరువూరు నియోజకవర్గానికి సంబంధించి వైసిపి అభ్యర్థిని ప్రకటించిన ఆ పార్టీ పెద్దలు నందిగామకు ఇంకా సమన్వయకర్తను వెల్లడించాల్సి ఉంది. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్‌ను తిరువూరు వైసిపి అభ్యర్థిగా ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన స్వామిదాస్ ఆపార్టీ అభ్యర్థిగా తిరువూరు నుంచి రెండుసార్లు గెలుపొందారు. అయితే ఇటీవల ఆయన వైసిపిలో చేరారు. నల్లగట్ల స్వామిదాసుకు ఇటీవల టిడిపి నుండి వైసిపిలో చేరిన విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ప్రధాన అనుచరుడిగా ముద్ర ఉంది. నానితోపాటే ఆయన కూడా వైసిపిలోకి వెళ్లారు. జిల్లాలో సీనియర్ టిడిపి నేతల్లో స్వామిదాసు ఒకరు. 1994, 1999లో టిడిపి నుంచి గెలిచిన ఆయన 2004, 2009, 2014 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు ఓడిపోయారు. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టానం 2019లో ఆయనకు సీటు కేటాయించలేదు. స్వామిదాసుకు బదులుగా పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను టిడిపి రంగంలో దింపింది. అయితే జవహర్ కూడా వైసిపి అభ్యర్థి రక్షణనిధి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత కూడా టిడిపి అధిష్టానం నల్లగట్లను కాదని శావల దేవదత్‌కు తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించింది. దీంతో అప్పటి నుండే స్వామిదాసు టిడిపి అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. ఈనేపథ్యంలో కేశినేని నానితోపాటు ఆయన వైసిపిలోకి వెళ్లడం,

(మిగతా 6లో)

డిఎస్‌సి నోటిఫికేషన్‌ను సవరించాలి

- యుటిఎఫ్ నేతల డిమాండ్
- జిఒ కాపీలు దహనం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : అప్రెంటిస్ వ్యవస్థ జిఒ 56 రద్దు చేసి డిఎస్‌సి నోటిఫికేషన్‌ను సవరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం జరిగింది. జిఒ ప్రతులను దహనం చేసిన ఆందోళన నిర్వహించారు. నగరంలోని గవర్నరుపేటలో గల యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయ ఆవరణలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్‌సి-2024 నోటిఫికేషన్ జిఒ 11లో గతంలో ఉన్న రెండేళ్ల అప్రెంటిస్ విధానాన్ని తీసుకువస్తూ సూచిక జిఒ 56 తేదీ 07/02/2024 అనుసరించి మొదటి సంవత్సరం మూలవేతనంలో 50 శాతం గౌరవ వేతనం, రెండో సంవత్సరం 60 శాతం గౌరవ వేతనం ఇస్తూ నోటిఫికేషన్ జిఒ 11 విడుదల చేసిన నేపథ్యంలో ఈ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ 1994లో ప్రవేశ పెట్టిన అప్రెంటిస్ వ్యవస్థ రద్దు కోసం యుటిఎఫ్ నేతలతోపాటు పిడిఎఫ్ ఎంఎల్‌సిలు 16 ఏళ్లపాటు పోరాడారని, ఫలితంగా 2011లో దానిని రద్దు చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం నేడు మళ్లీ నేడు అటువంటి వెట్టిచాకిరీ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. జిఒ 56 రద్దు చేసి రెగ్యులర్ ఉద్యోగ ప్రాతిపదికన పూర్తి వేతనాల జిఒను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె .శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య, జిల్లా కార్యదర్శులు ఎ.అనంత్ కుమార్, ఎం.రవిచంద్రశేఖర్, బి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నూతన డీఎస్సీలో అప్రెంటిస్ ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నందిగామ కార్యాలయం వద్ద జిఓ కాపీలను దహనం చేశారు. యుటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బి. రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నూతన డీఎస్సీలో రద్దు చేసిన అప్రెంటిస్ విధానం పున:ప్రవేశం పెట్టడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్రెంటిస్ జీవో కాపీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నందిగామ మండల అధ్యక్షులు బెనర్జీ, కార్యదర్శి నరసింహారావు, నాయకులు గంగరాజు, వెంకటాద్రి, శ్రీనివాసరావు నాగుల మీరా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. సిఐటియు నందిగామ సహాయ కార్యదర్శి కర్రి వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు.

నందిగామలో...

పరిహారం కోరుతూ రైతులు వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం: మిచౌంగ్ తుపాను నేపథ్యంలో మండలంలోని వరి, ప్రత్తి, మిరప, పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనాలు తయారు చేశారు. సంక్రాంతి లోపు రైతుల ఖాతాల్లో పరిహారం జమ చేస్తామన్న ప్రభుత్వం మరిచిపోయిందని కౌలు రైతుల సంఘం, రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ విషయమై సోమవారం స్పందనలో వినతిపత్రం సమర్పించారు. వెంటనే పరిహారంతో పాటు క్రాఫ్ ఇన్సూరెన్స్ రైతులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గువ్వల సీతారామిరెడ్డి, మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, చెరుకు వీరారెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, మల్లవరపు కుటుంబరావు, జానపాటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

సొసైటీ అధ్యక్షునిగా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కంచికచర్ల: రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు దోహద సభ్యుడు కేశినేని శ్రీనివాస్ నాని అన్నారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల సొసైటీ అధ్యక్షుడు ఆలోకం శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం సోమవారం గొట్టుముక్కల సొసైటీ వద్ద జరిగింది. వైసిపి నాయకుడు తంగెళ్ళమూడి రామారావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలోకం శ్రీనివాస్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, నాయకులు గుదే అక్కారావు, కాలవ పెదబాబు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని మంగొల్లు గ్రామానికి చెందిన ఈళ్ల సుబ్బారావు, వల్లెపు ముత్తయ్య తదితరులు సోమవారం టిడిపిలో చేరారు. వారికి నెట్టెం శ్రీ రఘురామ్, శ్రీరాం తాతయ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ షరీఫ్, మన్నే నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలోని 25 మరియు 26వ వార్డుల్లో సోమవారం పోతుల సుకన్య తదితరులకు ఆరోగ్యశ్రీ కార్డులు వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సుందరమ్మ, జగన్, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధికి శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని అందించేలా నియోజకవర్గంలో పార్కులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 32వ డివిజన్ అయోధ్యనగర్లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.కోటితో అల్లూరి సీతారామరాజు పార్కు ఆధునికీకరణ పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం 33వ డివిజన్ సత్యనారాయణపురంలో రూ. 20 లక్షల నిధులతో అభివద్ధి పరచిన ఆంధ్రరత్న పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శర్వాణిమూర్తి, చన్నగిరి రామ్మోహన్ రావు, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, నాయకులు దోనేపూడి శ్రీనివాస్, ఒగ్గు గవాస్కర్, గుండె సుందర్ పాల్ పాల్గొన్నారు.
రైటప్: రక్తదానం చేస్తున్న ఆర్టీసి సిబ్బంది

బస్‌స్టేషన్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ: రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక పిఎన్ బస్‌స్టేషన్‌లోని ఎపిఎస్‌ఆర్‌టిసి సెంట్రల్ డిస్పెన్సరీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్‌టిఆర్ జిల్లా వారి సహకారంతో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరాన్ని ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి ఎంవై దానం ప్రారంభించారు. ఈ సందర్భంగా 51 మంది ఆర్టీసి ఉద్యోగులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నుంచి డాక్టర్ టివి రామారావు, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ ఎ జాన్ సుధాకర్, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బషీర్ అహ్మద్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: షాదీఖానా పనులను కొందరు వ్యక్తులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ముస్లింలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 3వ రోజు కొనసాగాయి. ఈ నిరాహార దీక్షకు రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ శాంతినగర్ సమీపంలోని పుట్టబజార్ నందు 6 కోట్ల విలువ చేసే 29 సెంట్లు స్థలంలో 75 లక్షల వ్యయంతో ముస్లింల కోసం షాది ఖానా నిర్మిస్తుంటే ఓర్వలేని టిడిపి వారు కోర్టులో కేసులు వేయించి నిలుపుదల చేశారని ఆరోపించారు. ప్రజలకు మంచి చేసే విషయంలో ఎప్పుడూ న్యాయమే గెలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీక్షలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రన్ హుసేన్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షు షేక్ మొహిద్దిన్, షాది ఖానా ప్రెసిడెంట్ ఎక్సైడ్ బాష, ప్రభుత్వ ఆస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు అక్బర్ ఖాన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ మస్తాన్, పఠాన్ నాగులు, షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

సుందరీకరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలో విజయవాడ రోడ్డు నందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టూ బ్యూటిఫికేషన్, వాటర్ ఫౌంటెన్ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. 11 లక్షల రూపాయలతో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టు వాటర్ ఫౌంటెన్, బ్యూటిఫికేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హుండీల ఆదాయం రూ.6.37 లక్షలు

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని బొర్రగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ గోపయ్య దేవస్థానానికి హుండీల ద్వారా రూ.6,37,003 ఆదాయం లభించినట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు. సోమవారం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ చెలికాని వెంకట సత్య వరప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ,శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యదర్శి కె. హేమలత పర్యవేక్షణలో దేవస్థాన ఆవరణలో హుండీలను లెక్కించారు. గడిచిన 208 రోజులకు హుండీలను లెక్కించినట్లు తెలిపారు.

డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా గూడ్స్, ట్రక్, టాక్సీ మరియు ఆటో రిక్షా డ్రైవర్లకు మండలంలోని చిల్లకల్లు నేషనల్ హైవే పై జియంఆర్ టోల్ ప్లాజా వద్ద మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవిఐ యం రవికుమార్ మరియు జియంఆర్ టోల్ ప్లాజా సిబ్బంది సంయుక్తంగా డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్లజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలం, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తిరువూరు: బిసి సంఘం తిరువూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సంఘ సమా వేశం తిరువూరు బోసుబొమ్మ సెంటర్ లో బిసి అంఘ కార్యాలయంలో జరిగింది. గౌరవ అధ్యక్షుడుగా నర్సింగ్ వెంకటకష్ణ, అధ్యక్షుడుగా మాయిరి వెంకటరమణ, ఉపాధ్యక్షుడుగా నామ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్య దర్శిగా తీగల ఆంజనేయులు, అధికార ప్రతినిధిగా, యాట జమలయ్య, కోశాధికారిగా యరనూక రవి, ప్రచార కార్యదర్శి పైడిపల్లి వీరస్వామి తదితరులను ఎన్నుకున్నారు. బిసి సంఘం తిరువూరు నియోజవర్గ అధ్యక్షుడు దండుగుల శివశంకర్, జిల్లా నాయకులు ఆడెపు శ్రీనివాసచారి, కాలసాని నాగేశ్వరరావు, కోమటి చెన్నారావు, పోతురాజు ఆంజనేయులు తది తరులు సమావేశంలో పాల్గొన్నారు.

తిరుపతిరావుకు సంఘీభావం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: వైసిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి సర్నాల తిరుపతిరావును సోమవారం ఇబ్రహీంపట్నం ముస్లిం యువకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపిపి నాయకులు జోగి రాము, ముస్లిం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని పలు వీధుల్లో లోఓల్టేజ్ సమస్య ను ఆ ప్రాంతవాసులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దష్టికి తీసుకురావడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారం చూపారు. ఈ మేరకు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఒక ప్రకటనలో మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని గురుకుల పాఠశాల, విష్ణు ప్రియ నగర్, కనపర్తి నగర్, విద్యా నగర్, ఎస్ జి ఎస్ కాలేజి, తొర్రగుంటపాలెం అర్ టి ఓ రోడ్డు, చిల్లకల్లు రోడ్డు, మై హెూమ్, పెద్దనవీధి తదితర ప్రాంతాలలో 1.10 కోట్ల రూపాయలతో 100 కెవి 16 నూతన ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత వాసులకు కరెంట్ కష్టాలు తొలిగాయి అన్నారు. ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే విద్యుత్ సమస్యలు తక్షణ పరిష్కారం చూపుతామన్నారు. మరి కొద్ది రోజుల్లో ఈ ట్రాన్స్ పారం లు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.

కోట్లాది రూపాయలతో గ్రామీణాభివృద్ధి : ఉదయభాను

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: వైసిపి పాలనలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. మండలంలోని ముచ్చింతల, అనిగండలపాడు, గుమ్మడిదురు గ్రామల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివద్ధి చెందుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వసతుల కల్పనలో, పల్లెలు పట్టణాలతో పోటీ పడుతున్నాయని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రధాన రహదారులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో పార్టీలకతీతంగా ప్రతిఒక్కరికి అందించామన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఉదయభాను

రేపు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యములో నడుపబడుచున్న టిటిడి కళ్యాణ మండపము పూర్తి మరమత్తులకు, నూతనముగా 14 ఏసీ గదులు నిర్మాణం చేపట్టుటకు మరియు వాటర్ సంపు ఏర్పాటుకు తిరుమల తిరుపతి దేవస్థానము నుండి సుమారు రెండు కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కార్యనిర్వహణాధికారిణి శిరిపరపు హేమలత దేవి తెలిపారు. ఈ నిర్మాణ పనులను ఈ నెల 14న ఉదయం గంటలకు శాసనసభ్యులు సామినేని ఉదయభాను, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలానికి చెందిన గుత్తికొండ సుబ్రహ్మణ్యం రోడ్డు ప్రమాదంలో గాయ పడగా కాలుకుతీవ్ర ఇన్ఫెక్షన్ సోకటంతో ఆరోగ్య పరిస్థితులు బాగోలేక ఆర్థిక ంగా ఇబ్బందిపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిఎస్ఆర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి కష్ణా జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగర్‌లో నివాసం ఉంటున్న సుబ్రహ్మణ్యంకు బీసీ సంఘం నాయకులు నిత్యావసర సరుకులు బియ్యం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు బొల్లా ఫణి బాబు, చల్లపల్లి మండల బీసీ సంఘం అధ్యక్షులు గొరిపర్తి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై వినతి

సమస్య వివరిస్తున్న ఆర్‌టిసి కాలనీ వాసులు

ప్రజాశక్తి - గుడివాడ : గత రెండు నెలలుగా ఆర్‌టిసి కాలనీ వాసులకు తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని, 3 రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని మాజీ మున్సిపల్ పతిపక్షనేత లింగం ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు చాంబర్‌లో అయనను వార్డు ప్రజలతో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్‌టిసి కాలానీలో ఫ్లైఓవర్ బిడ్జిని నిర్మించడానికి 2నెలల క్రితం రోడ్డుకు ఇరువైపుల ఉన్న తాగునీటి పైపులైన్లను కట్ చేసి మళ్లీ బిగించలేదన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు వాటర్ వర్క్స్ ఏఇని పలిచి సమస్యను 2రోజులో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు గోపి, దాసరి సుబ్బారావు, ఐనంపూడి బ్రహ్మజీ, పొట్లూరి రాజా, పాల్గొన్నారు.

అలాగే వేసవి రాకముందే పట్టణంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని సామాజికవేత్త మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావుకు స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ చరణ్, శివ, శ్యామ్‌బాబు. తదితరులు పాల్గొన్నారు.

పర్వతనేని ఉపేంద్రకు నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : ఎన్‌టిఆర్ స్టేడియం నిర్మాణంలో పర్వతనేని జగన్‌మో హన్‌రావు చేసిన కృషి మర్చిపో లేనిదని కమిటి మాజీ ఉపాధ్య క్షులు, సంయుక్త కార్యదర్శులు పిన్నమనేని సాంబశివ రావులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో పర్వతనేని జగన్‌మోహనరావు 19వ వర్ధంతిని పురస్కరించుకుని అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం అయన స్టేడియం నిర్మాణానికి చేసిన కృషిని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పర్వతనేని ఆనంద్ , బొగ్గవరపు తిరుపతయ్య, నేరుసు శేషగిరిరావు, చింత రఘుబాబు స్టేడియం మేనేజర్, కోచ్‌లు, సిబ్బంది, పాల్గొన్నారు.

వెంకటకృష్ణ సేవలు అభినందనీయం

కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు మాదివాడ వెంకటకృష్ణ సేవలు అభినందనీయమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు పేర్కొన్నారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస్ కేంద్రంలో గత నెల 28వ తేదీన అక్షయ డెవలపర్స్ అధినేత, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంకటకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు జరుపుకున్న 620 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జిల్లా నాయకులు మండలి రాజేష్ లు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మాదివాడ వెంకటకష్ణ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమా లను అభినందించారు. వైసీపీ ప్రభుత్వంలో అవనిగడ్డ నియోజకవర్గంలో అభివద్ధి శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, మోపిదేవి, కోడూరు, చల్లపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు రత్న గోపాల్, మర్రే గంగయ్య, చోడగం విమల కష్ణ, సీనియర్ నాయకులు నె రుసు కష్ణాంజనేయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే స్వగృహంలో నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కు సోమవారం తెలిపారు. ప్రజలనుండి సమస్యలు తెలుసున్న ఆయన అధికారులతో ఫోనులో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

‘బాబు ష్యూరిటీ’ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండ లం ఆకులమన్నాడు గ్రామంలో సోమవారం బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొని ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, గోపి నాగబాబు, ఆకుల మన్నాడు సర్పంచ్, మొహమ్మద్ రఫీ, ఎజ్జు శివాజీ, ఎన్ ఏ బేగ్, కట్ట మునేశ్వరరావు, కాసగాని శ్రీనివాసరావు, పోతుల రాము తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేమవరం, వెణుతురుమిల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గుడివాడ టిడిపి ఇంచార్జి వెనిగండ్ల రాముకు టిడిపి, జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రాము ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు, మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జంగం మోహన్ రావు, వల్లభనేని బాబురావు, తూము పద్మజ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని నాలుగో వార్డ్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, నడకుదుటి జనార్ధన్ రావు రావి నాగేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, బచ్చు రఘునాథ్, అడపా శ్రీనివాసరావు పాల్గొన్నారు **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** సంక్షేమ పథకాల పేరుతో కల్లోలం సష్టిస్తున్న వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ గన్నవరం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. బాపులపాడు మండలం వేలేరు, ఎస్.ఎన్.పాలెం గామంలోని శివారు ముందడుగు కాంప్లెక్స్‌లో సోమ వారం టీడీపీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీకార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాజా సురేష్, కార్యదర్శి ఆం గడాల సీతయ్య, యువత అధ్యక్షుడు పోలగాని వెంకటేశ్వరరావు, మహిళా కమిటీ అధ్యక్షురాలు వల్లూరి రాణి, శ్రీకాకుళపు రాజేష్, బర్రె బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

బాపులపాడు మండలంలో పాల్గొన్న యార్లగడ్డ

గుడ్లవల్లేరు మండలంలో పాల్గొన్న వెనిగండ్ల రాము

గూడూరు మండలంలో పాల్గొన్న నాయకులు

ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు గ్రామ చివర పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను ఎస్సై సందీప్ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1420 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కంకిపాడు మండలంలో పేకాట, కోడి పందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా జూద క్రీడలు నిర్వహించిన ఎడల 9440627044 నెంబర్కు తెలపాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

బాలిక మృతి ఘటనలో ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కలు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న గరికపాటి పూర్ణచంద్రరావుపై ఏఎంసీ చైర్మన్ ఎం. బేబీకుమారి, పాఠశాల వ్యవస్థాపకులు విశ్వనాథుని వాసు జిల్లా కలెక్టర్ ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలికను లైంగికంగా వేధించడం వల్ల ఆ బాలిక ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిందని వారు పేర్కొన్నారు. కాగా ఈనెల ఆరో తేదీన ఇంటి వద్ద ఆత్మహత్య చేసుకొని మృతి చెందిందని, అనంతరం కుటుంబ సభ్యులు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి అంత్యక్రియలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ లోపు సంబంధిత ఉపాధ్యాయుడు ఎవరికి చెప్పకుండా సెలవు పెట్టాడని, అతని ప్రవర్తనపై ఆరాతీయగా ఆ బాలికను నిత్యం వేధించేవాడని అసభ్యక పదజాలంతో దూషించేవాడని తెలుసుకున్నట్లు తెలిపారు. గతంలో పలు పాఠశాలల్లో ఇలాంటి ప్రవర్తనను గమనించి గ్రామస్తులు బుద్ధి చెప్పారన్నారు. ఈ విషయంలో హెచ్ఎం సరైన సమాధానం చెప్ప ట్లేదని ఆరోపిస్తున్నారు. కాగా అధికారులు ఆ ఉపాధ్యాయుడిని రక్షించేందుకు చూస్తున్నారని తెలుసుకొని సోమవారం ఏఎంసీ చైర్మన్, పాఠశాల వ్యవస్థాపకులు మచిలీపట్నం వెళ్లి జిల్లా కలెక్టర్కు ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. బాలిక ఆత్మహత్యపై తగిన విచారణ జరిపి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి కోడూరు : కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం కోడూరు ప్రధాన సెంటర్లో ఎస్ఐ పి.శిరీష ఆధ్వర్యంలో డాక్యుమెంట్లు లేని వాహనాలకు చలానాలు విధించారు. అలాగే మోటరు వాహనాలపై పెండింగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని తెలిపారు. ఈ డ్రైవ్ లో వాహనాల మీద ఉన్న పెండింగ్ చలనాలు పరిశీలించి, పెండింగ్ చలానాలు ఉన్న వాహన యజమానులు, మీసేవ కేంద్రం ద్వారా వెంటనే చలానాలు కట్టించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎస్‌పి శ్రీకాంత్

రోడ్డు ప్రమాదాల నివారణపై బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గుడివాడ డిఎస్‌పి పి.శ్రీకాంత్ కోరారు. డిజిపి ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి రోడ్డు భద్రత బైక్ ర్యాలీని సోమవారం డిఎస్‌పి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం లక్షా 50 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఈ సంవత్సరం 50 శాతం రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ అధికారులు, మోటార్ ఇన్స్పెక్టర్ లు, ఇతర శాఖ అధికారులు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జనవరి 24 నుండి ఫిబ్రవరి 19 వరకు గుడివాడ డివిజన్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రాణాలను కాపాడుకుంటూ ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ సి ఐ కె ఏసుబాబు, ఎస్సై జి సత్యనారాయణ, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, కార్యదర్శి ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలతోనే నూతన ఆవిష్కరణలు

• ఎంఎల్ఎ విష్ణు, ఎంఎల్‌సి లక్ష్మణరావు • జిల్లాస్థాయి 11వ సైన్స్ ఫెయిర్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, పిడిఎఫ్ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. విజయవాడ లయోలా కళాశాలలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 11వ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను సోమవారం ఎంఎల్ఎ విష్ణు, ఎంఎల్‌సి లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ విష్ణు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా గుర్తింపు పొందేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. సమాజా పురోభివృద్ధి అనేది ఏదో ఒక మంచి ఆలోచన నుంచి ఉద్భవిస్తుందన్నారు. విద్యార్థులు సజనాత్మకమైన ఆలోచనల ద్వారా సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించాలన్నారు. శాస్త్రీయ దక్పథాన్ని మరింత పెంచుకోవాలన్నారు. ఎంఎల్‌సి లక్ష్మణరావు మాట్లాడుతూ సజనాత్మక నైపుణ్యం, శాస్త్రీయ దక్పథంతో శాస్త్ర సాంకేతిక, వైద్యరంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శాస్త్రవేత్తలుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కషిచేయాలన్నారు. ప్రముఖ శాస్త్రవేత్తలు ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజుల్లోనే కొత్త కొత్త ఆలోచనలతో పరిశోధనలు చేసి గొప్ప ఫలితాలను సాధించారని, తద్వారా ప్రపంచంలోనే దేశ ప్రతిష్టతను అగ్రభాగాన నిలిపారని అన్నారున. వారి స్ఫూర్తితో ఇన్నోవేటెడ్ రీసెర్చ్‌లకు ప్రయత్నించాలన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తిని పెంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈసైన్స్ ఎగ్జిబిషన్‌లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సుమారు 120పైగా ఆవిష్కరణలను ప్రదర్శించారు. వీటిలో ఉత్తమ ఆవిష్కరణలను రూపొందించిన విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేస్తామని విద్యా శాఖ ఉప సంచాలకులు కె.వి.ఎన్.కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎ.శ్రీ శైలజారెడ్డి, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, జిల్లాసైన్స్ అధికారి హుస్సేన్, జిల్లాకు చెందిన మండల విద్యా శాఖ అధికారులు యం.వీరస్వామి, విజయరామారావు, సోమశేఖర నాయక్, ఎ.సూరిబాబు, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు

నూతన విద్యుత్ లైన్లు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: సిఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వ హయాంలోనే కంచికచర్ల పట్టణ అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో కంచికచర్లను మరింత అభివద్ధి చేసి చూపిస్తామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. కంచికచర్ల ల వసంత కాలనీ, ఇందిరా కాలనీలలో ఇళ్ళను తాకుతూ ప్రమాదకరంగా ఉన్న 33 కెవి విద్యుత్ లైన్లు 1.05 కోట్ల వ్యయంతో తొలగించి , వేరే కొత్త గా వేసిన లైన్ కు విద్యుత్ సరఫరా పనులను ఎంపీ కేశినేని నాని తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ జి బి శ్రీనివాస్ రావు, డిఈఈ కె వై కొండలరావు. ఎంపిపి షేక్ మలక్ బషీర్, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిటిసి వేమా రోజా రమణి, వైసిపి నాయకులు కాలవ పెదబాబు, నంబూరు పెదబాబు, శేషం వాసు అనుమోలు వాసు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక గొట్టుముక్కల రోడ్డులో అభివద్ధి పనుల శిలా ఫలకం ఆవిష్కరించారు. అనంతరం స్థానిక అరుంధతీ కాలనీ, అంబేద్కర్ కాలనీల్లో 70 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ శంకుస్థాపన చేశారు.

తిరుపతమ్మ ఆలయంలో వేలం పాటలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి వివిధ రకాల బహిరంగ వేలం పాటలు ద్వారా సుమారు 50 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె రమేష్ నాయుడు తెలిపారు. ఆలయం వద్ద సోమవారం వివిధ రకాల బహిరంగ వేలం పాటలు అధికారులు నిర్ణయించారు. దేవస్థానం వద్ద ఐస్ క్రీమ్ లు విక్రయించే హక్కును గ్రామానికి చెందిన అజయ్ కుమార్ రూ.4.70 లక్షలకు, పొంగళి షేడ్స్ వద్ద మట్టి కుండలు విక్రయించే హక్కును గ్రామానికి చెందిన సుబ్బారావు రూ.16 లక్షలు, పొంగళి షేడ్స్ నిర్వహణ హక్కును గ్రామానికి చెందిన శివ ప్రసాద్ రూ.28.54 లక్షలకు హెచ్చు పాటదారులుగా పాడుకున్నట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ.8 లక్షలు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో చిన్ని పర్యటన

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్ర ప్రజల్ని మోసం చేసిన జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నందిగామ మాజీ శాసనసభ్యురాలు సౌమ్య, విజయవాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కీసర, పెండ్యాల, వేములపల్లి, ఎస్ అమరవరం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని శూన్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కోగంటి బాబు, రాష్ట్ర బీసీ నాయకులు ఎర్రగాని నూకాలమ్మ, మన్నే సాత్విక, కొంగర మురళి, షేక్ దిలావర్ షబ్బీర్ పాల్గొన్నారు.

17న బాలోత్సవాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 17న తిరువూరు శ్రీవాహినీ కళాశాలలో జరగనున్న తిరువూరు నియోజకవర్గ స్థాయి బాలోత్స వం ద్వితీయ పిల్లల పండుగకు విద్యార్థులను అధిక సంఖ్యలో పంపించి బాలోత్సవంను విజయవంతం చేయాలని తిరువూరు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఎం.హరికష్ణ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. గంపలగూడెం మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సోమవారం కలిసి బాలోత్సవం ప్రాధాన్యతను వివరించారు. మట్టితో బొమ్మలు చేయడం, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, కథలు చెప్పడం, విచిత్ర వేషధారణ, పద్యాలు తాత్పర్యంతో వివరించడం వంటి వినూత్న అంశాలకు వేదిక కల్పించే తిరువూరు బాలోత్సవం నకు విద్యార్థుల పంపించి విజయవంతం చేసేందుకు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు గిరి, వెంక టస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎఆర్‌ఒలు అప్రమత్తంగా పని చేయాలి

అడిషనల్ సిఇఒ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి అన్ని అంశాలపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని, అప్రమత్తతతో నిబద్ధతతో పనిచేయాలని ఏపీ అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పి.కోటేశ్వరరావు అన్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్‌వో)లకు సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ జరిగింది. తూర్పుగోదావరి, ఏలూరు, కష్ణా, ఎన్‌టీఆర్, బాపట్ల, ప్రకాశం, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లాల ఏఆర్‌వోలకు అయిదు రోజుల శిక్షణ కార్యక్రమంలో జాతీయస్థాయి మాస్టర్ ట్రైనర్లు ఆశిష్ కుమార్ జీనా, ఎ.ఫెలిక్స్ రాజా, రాజేష్ కుమార్, యుక్తామిశ్రాలతో పాటు ఏపీ అడిషనల్ సీఈవో పి.కోటేశ్వరరావు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఆర్‌వో, పీవోల పాత్ర చాలా కీలకమైందని... ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని వివిధ అంశాలపై అవగాహన ఏర్పరుచుకొని విధుల నిర్వహణలో ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తొలిదశలో ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు 118 మంది ఏఆర్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

సామాజిక సేవలో రాంకో సిమెంట్స్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామ సమీపంలో గల రామ్ కో సిమెంట్ ఆధ్వర్యంలో రాంకో సోషల్ సర్వీస్ లీగ్ కార్యక్రమంలో భాగంగా నందిగామ శ్రీవల్లి పద్మావతి అమ్మవారి కోలాట నత్య బందం వారికి సోమవారం యాజమాన్యం 26 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిక్ కుమార్ శ్రీవాత్సవ కళాబందం నిర్వాహకులు నాగ పద్మావతి కోటేశ్వరరావు దంపతులకు అందజేశారు. ఈ కళాబందం వారు పరిసర ప్రాంతాల్లోని బాలబాలికలకు కోలాట నత్యాలను నేర్పించి తెలుగు పండగలను, సంస్కతి సంప్రదాయాలను పరిరక్షణలో భాగంగా కళా ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలోని వసంత కళావేదికలో సంస్కతి కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ జనరల్ మేనేజర్ అకౌంట్స్ మహమ్మద్, సీనియర్ డిజిఎం హెచ్‌ఆర్ రామకష్ణ సాయి, కోలాట నత్య బందం పాల్గొన్నారు.

నాదిర్ గోద్రెజ్‌కు అవార్డు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ నాదిర్ గోద్రెజ్ కు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు లభించింది అని సంస్థ ప్రతినిధి ఈశ్వర్.కె ఒక ప్రకటనలో తెలిపారు ఫెస్టి సైడ్స్ మాను ఫ్యాక్చరర్స్ అండ్ ఫార్ములేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అత్యంత ప్రతిష్టాత్మకమైన జీవితకాల సాఫల్య పురస్కారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్‌ను పలువురు అభినందించారు.

అపర్ణ ఫార్మా సూటికల్స్‌కు గుర్తింపు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: అపర్ణ ఫార్మా సూటికల్స్ తయారీ యూనిట్‌కు యుఎస్‌ఎఫ్‌డిఎ క్లియరెన్స్ సర్టిఫికేట్ లభించిందని సంస్థ మేనేజింగ్ డైరక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. నగరంలోని ఒక హెూటల్ నందు సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సంస్థను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ఎప్పటికపుడు ఆదునిక టెక్నాలజీ నీ అనుసరిస్తుంది అన్నారు.తమ సంస్థకు మంచి ప్రమాణాలు గల గుర్తింపు రావడం ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

ఆటో కార్మిక సంఘాల జెఎసి పిలుపు

కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఆటో సంఘాల నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: అన్ని రంగాల డ్రైవర్లకు ఉరితాడులా మారిన (106) 1.2 క్రిమినల్ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అమలు చేయటాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా అన్ని రంగాల మోటార్ కార్మికులు జరిపే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డులోని సిఐటియు కార్యాలయంలో విజయవాడ ఆటో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్సఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) కోశాధికారి కె.దుర్గారావు, ఐఎఫ్‌టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముని శంకర్, ఆటో వర్కర్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి గూడెల జనార్ధన్, టిఎన్‌టియుసి సెంట్రల్ సిటీ అధ్యక్షులు గరిమెళ్ళ చిన్న, ఆటో వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) నగర ప్రధాన కార్యదర్శి ఆర్. కనకారావు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో బిజెపి ప్రభుత్వం మోటార్ వెహికల్ చట్ట సవరణ బిల్లును తీసుకువచ్చి వేలాది రూపాయల జరిమానాలు, కఠినమైన శిక్షలు విధించేవిధంగా చట్టం తీసుకువచ్చిందని, అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం 21 నెంబర్ జీవో తీసుకువచ్చిందని అన్నారు. ఈ నేపథ్యంలో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా భారతీయ న్యాయ సంహిత 2023 సెక్షన్ (106)1.2 తీసుకువచ్చి అనుకోనివిధంగా ప్రమాదం జరిగితే ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించేవిధంగా చట్టం చేయటం వల్ల మోటారు రంగ కార్మికులు, వారి కుటుంబాల వారు రోడ్ల పాలవుతున్నారని తెలిపారు. మీడియా సమావేశంలో ఆయా యూనియన్ల నాయకులు బి. రూబెన్ కుమార్, ఎం.హనుమంతరావు, ఎస్.డి.కరీముల్లా, జి.శ్రీనివాసరావు, ఎర్ర రాములు, కె.యంకచ్చి, సి.హెచ్ పెద్దిరాజు, ముని అప్పలస్వామి, విజ్జి భాస్కరరావు, రాఘవులు, కష్ణ పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా చల్లపల్లి-నడకుదురు రోడ్డు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి-నడకుదురు ప్రధాన రహదారి గోతులుపడటంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు, ప్రయాణికులు అంటున్నారు. ఈ రహదారిలో అవనిగడ్డ కరకట్ట ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, ఇసుక టిప్పర్లు తిరగటంతో రహదారి పూర్తిగా గుంటలు మయంగా మారింది. ఈ రహదారి వెంట ప్రయాణం వాహనదా రులకు ప్రాణసంఘటనగా మారాయి. గత నెలలో ఆర్టీసీ బస్సు పల్టీ కొట్టగా నాలుగు రోజుల క్రితం చెరుకు ట్రాక్టర్ బోల్తా కొట్టింది. సోమవారం మరో ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. సోమవారం చెరకులోడుతో వస్తున్న ట్రాక్టర్ ట్రక్కు రోడ్డుపై ఉన్న గోతులు కారణంగా పల్టీ కొట్టింది. రోడ్డుకు ఇరువైపులా ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. నాలుగు రోజుల క్రితం ఇదే మార్గంలో చెరుకులోడుతో వస్తున్న ట్రక్కు పల్టీ కొట్టగా వారం రోజుల వ్యవధిలో ఇది రెండవది. చల్లపల్లి శివారు రైస్ మిల్ వద్ద రోడ్డుపైనే ట్రక్కు పల్టీ కొట్టంతో ద్విచక్ర వాహనాలు మినహా పెద్ద వాహనాలు రాకపోకలు సాగించే అవకాశం లేకుండా పోయింది. దీంతో భారీ వాహనాలను పాగోలు గ్రామం మీదుగా చల్లపల్లికి తరలిస్తున్నారు. నెలరోజుల క్రితం మేకవారి పాలెం వద్ద ఇదే రోడ్లో గోతులు కారణంగా 50 మంది ప్రయాణికులతో వెళుతున్న కరకట్ట ఎక్స్‌ప్రెస్ మురికిబోదిలోకి పల్టీ కొట్టింది కొట్టింది. అదష్టవశాత్తు ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం స్పందించడం లేదు. రోడ్డు వేయటం లేదు సరి కదా కనీసం రోడ్డుపై ఏర్పడిన గోతులను కూడా పూడ్చే ప్రయత్నం చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై గుంటలు పూడ్చి రాకపోకలు సాగించేందుకు అంతరాయం కలగకుండా చూడాలని కోరుతున్నారు.

సమస్య వింటున్న ఎస్‌పి నయీమ్ అస్మి

సమస్యల పరిష్కారమే 'స్పందన' లక్ష్యం : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజలకు మరింత చేరువగా వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో విచారణ జరిపి వాటికి అనుగుణంగా త్వరితగతిన పరిష్కారం అందించడమే స్పందన కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ఎల్లవేళలా కష్ణా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని కాబట్టి ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ధైర్యం గా పోలీస్ శాఖ దష్టికి తీసుకురావాలన్నారు. అలాగే స్పందన లో పిర్యాదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారి కోసం నూతనంగా బోజన ఏర్పాట్లు చేశారు. మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ కార్యాలయం తెలిపింది.

కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక 25 వ డివిజన్ నందు పట్టణ ప్రగతి యూనిట్ లో భాగంగా కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ షాప్‌ని నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థికంగా స్థిర పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, 25 వ డివిజన్ ఇంచార్జ్ కొలుసు హరిబాబు, సిఎంఎం బసవేశ్వరరావు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పంట రుణాల మంజూరుకు కృషి

- విశ్వనాథపల్లి పిఎసిఎస్ చైర్‌పర్సన్ దుర్గారావు

ప్రజాశక్తి-కోడూరు : విశ్వనాథపల్లి పిఎసిఎస్‌ను అభివృద్ధి పథంలోకి నడిపించాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి పీఏసీఎస్ వద్ద నూతన చైర్ పర్సన్ గా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట దుర్గారావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ సొసైటీని అభివద్ధి పరచాల్సిన బాధ్యత నూతనంగా బాధ్యతలు చేపట్టిన తోట దుర్గారావు పై ఉందన్నారు. నూతన చైర్మన్ గా నియమితులైన తోట దుర్గారావు మాట్లాడుతూ సంఘం ద్వారా రైతులకు అందించే రుణాలు సకాలంలో అందించడానికి కృషి చేస్తానని, డిపాజిట్లు సేకరించే విషయంలో సిబ్బందికి తోడ్పాటునందిస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో

తోట దుర్గారావును సన్మానిస్తున్న దృశ్యం

జిల్లా రైతు భాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఉల్లిపాలెం పిఎసిఎస్ చైర్మన్ కటకం కుటుంబరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండవీటి వెంకటనారాయణరావు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న ఇవ్వడం గర్వకారణం : బండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం తెలుగు వారికి గర్వ కారణం అని జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ భారతదేశ నూతన ఆర్థిక సంస్కరణల పితామహుడు, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, భారత మాజీ ప్రధాని భారత విశిష్ట పండితుడు, రాజనీతిజ్ఞుడిగా, నరసింహారావు భారతదేశానికి వివిధ హెూదాలలో విస్తతంగా సేవలందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, అనేక సంవత్సరాల పాటు పార్లమెంటు, శాసనసభ సభ్యునిగా చేసిన కషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ నాయకులు ఎస్‌వి బాబు, కర్రీ మహేష్, కూనసాని నాగబాబు, మోకారవి, శ్రీపతి వాకలరావు పాల్గొన్నారు.

15న 5కె, 10కె రన్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ(ఎస్.ఆర్.జి.ఈ.సి.) రజతోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పురుషులకు 10కే రన్, మహిళలకు 5కే రన్ పోటీలను ఈనెల 15వ తేదీన నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన పురుషులకు వరుసగా రూ.20,000, రూ.15,000, రూ.10,000, రూ.7,500, రూ.5000 లు, మహిళలకు వరుసగా రూ.10,000, రూ.7,500, రూ.5000, రూ.3000, రూ.2000 లు నగదు బహుమతులను, రజతోత్సవ పతకాలను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ పోటీలకు వయోభేదం, విద్యార్హత తో నిమిత్తం లేకుండా ఉత్సాహవంతులైన రాష్ట్ర పౌరులందరూ పాల్గొన వచ్చుననీ తెలిపారు. ఉదయం గం.7.00 లకు పురుషులకు గుడివాడ మార్కెట్ యార్డు నుండి, మహిళలకు అంగలూరు సెంటర్ నుండి ఈ పరుగు పోటీలు ప్రారంభించి గుడ్లవల్లేరు రైల్వే గేట్ సమీపంలో గల సాయిబాబా గుడి వద్ద ముగుస్తాయని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్ ను 9959592638, కో ఆర్డినేటర్ జి. అశోక్ రెడ్డి 9441698556 నందు సంప్రదించాలని కోరారు.

పాటల పోటీలు

ప్రజాశక్తి - గుడివాడ : కళాకారుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు బి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఘంటసాల వెంకటేశ్వరరావు 50వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్యేకంగా సంగీత విభావరి నిర్వహించారు. ఈ సంగీత విభావరిలో గుడివాడ, గుంటూరు, విజయవాడలకు చెందిన పులువురు వీనుల విందుగా పాటలను పాడి ప్రజలను మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం ముఖ్య అతిథులు గూడపాటి భానుప్రసాద్, సురేంద్రబాబు, వంగివరపు నవీన్‌కుమార్, మట్టారాజా, నరహరిశెట్టి ప్రసాద్, వేముల సూరిబాబు, ఏడుకొండలు, జవ్వాజి గంగరాజు, పోకూరి మోహన్‌రావు, నరసింహారావులు బహుమతులను, కాళాకారులకు పించన్లు అందజేశారు. ఈ కార్యాక్రమంలో కళాకారుల సమాఖ్య అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ, సభ్యులు పాత శ్యాము, బి.వి సత్యం, లోయ రాధాకష్ణ, సాంబశివరావు, మల్లిక్, ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం

జబిన్‌ను అభినందిస్తున్న మంత్రి జోగి రమేశ్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఖేలో ఇండియా ఆర్ ఈసీ ఓపెన్ టాలెంట్ సబ్ జూనియర్ బాలికల సౌత్ జోన్ బాక్సింగ్ పోటీల్లో ఉయ్యూరుకు చెందిన అబ్దుల్ అఫియా జబిన్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయిపోటీలకు ఎంపికైంది. బెంగుళూరులో జయ ప్రకాశ్ నారాయణ నేషనల్ యూత్ సెంటర్లో ఈనెల 2 నుంచి 9వ తేదీవరకు జరిగి న 35- 37 కిలోల విభాగంలో అఫియాజబిన్ విశేష ప్రతిభ కనపరచి బంగారు పతకం సాధించింది. రాష్ట్ర గహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్, స్థానికులు కొండలరావు, రామచంద్రరావు, బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఉమామహేశ్వరరావు పలు వురు ప్రముఖులు బబిన్ను ఆమెకు శిక్షణ నిచ్చిన సూర్యను అభినందించారు.

134 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశకి-ఉంగుటూరు : మండలంలోని నారయ్య అప్పారావు పేట గ్రామంలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు నాలుగవ రోజు సోమవారం కంటి పరీక్షలు,క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ కు చెందిన మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ వారిచే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 134 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన కళ్ళ అద్దాలను, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్ నాగరాజు, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి శ్రీహరిబాబు, వైద్యులు డాక్టర్ ఎస్ తేజశ్వి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు : కలెక్టర్

స్పందనలో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : త్వరలో లోక్‌సభ, శాసనసభకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా అధికారు లందరూ అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న, విధులకు గైర్హాజరైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు హెచ్చరించారు.సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్వో కె.చంద్రశేఖర రావు, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సర్క్యులర్లు క్షుణ్ణంగా, శ్రద్ధగా చదువుకుని అవగాహన చేసుకోవాలని, వారికి అప్పగించిన బాధ్యతలను సజావుగా నిర్వహించాలన్నారు. త్వరలో ఎన్నికల అధికారులు అందరికీ స్పందన సమావేశ మందిరంలో ఉదయం, సాయంత్రం ఎన్నికలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజల నుండి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పీడీ పి ఎస్ ఆర్ ప్రసాద్, డి.ఎస్.ఓ పార్వతి, ఐ సి డిఎస్ పి డి సువర్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్, సర్వే భూ రికార్డుల ఏడి వెంకటేశ్వరరావు, జిల్లా దేవదాయ అధికారి శాంతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ న్యూస్ లెటర్‌ను ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేష సాయి

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ న్యూస్ లెటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ న్యూస్ లెటర్‌ను సోమవారం సంస్థ ఎక్సిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేష సాయి ఆవిష్కరించారు. గత కాలంలో రాష్ట్రంలోని జిల్లాలు, మండలాల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ పొందుపరచిన ఈ న్యూస్ లెటర్‌ను ఆయన హైకోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ వెంకటశేష సాయి మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థలు అర్హులందరికీ ఉచిత న్యాయ సహాయం అందించేందుకు, ప్రజలకు న్యాయవిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మజ్జి బబిత, హైకోర్టు లీగల్ సర్వీసుల కమిటీ కార్యదర్శి జి.మాలతి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ పరిపాలనాధికారి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివద్ధిలో కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లా అభివద్ధిలో కార్పొరేట్, ఇతర సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా క్రియాశీల భాగస్వామ్యం అందించాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సీఎస్ఆర్‌పై కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈసమావేశంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.సాంబయ్య, సీపీవో వై.శ్రీలత, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ టి.రాజు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు, ఉప కార్మిక కమిషనర్ సీహెచ్ ఆశారాణి, అల్ట్రాటెక్, కేసీపీ, హేమాద్రి సిమెంట్స్ లిమిటెడ్, రామ్‌కో ఇండస్ట్రీస్, బీపీసీఎల్, ఇండియన్ ఆయిల్, హెచ్‌పిఎల్, సహ్యాద్రి ఇండస్ట్రీస్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పందనలో 7 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అధికారులు 7 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో 3 ఇంజనీరింగ్ శాఖ, 3 పట్టణ ప్రణాళిక శాఖ, ఒకటి ఎస్టేట్ విభాగానికి సంబంధించిన అర్జీలు ఉన్నాయి. ఈకార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) రోహిణి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్-3 డా. బాబు శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్ (అమత్) లత, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జగదీష్ పాల్గొన్నారు.

13న కంప్యూటర్ పరీక్ష, ఇంటర్వ్యూల నిర్వహణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రత్యేక దత్తత ఏజెన్సీ, బాల సదనంలో వివిధ పోస్టుల భర్తీకి నవంబర్ 6న ఇచ్చిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ కెబిఎన్ కళాశాలలో కంప్యూటర్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమం, సాధికార అధికారి జి.ఉమాదేవి తెలిపారు. అభ్యర్థులకు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు ఆమె సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. కంప్యూటర్ టెస్ట్ లేనివారు నేరుగా ఉదయం 9 గంటలకు డిఆర్ఓ కార్యాలయానికి ఇంటర్వ్యూ లెటర్లను అనుసరించి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

జిల్లాస్థాయి స్పందనలో 118 అర్జీలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి తదితరులతో కలిసి అర్జీలు స్వీకరించారు. మొత్తం 118 అర్జీలు వచ్చాయి.

భ్రూణ హత్యలను నివారించాలి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సమాజంలో బాలబాలికల లింగ నిష్పత్తి ఎంతో నిస్పహకు గురిచేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రస్తుతం పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్ష, మూఢనమ్మకాలు వంటి విషయాల పట్ల అవగాహన కల్పించి ఆడ శిశువుల భ్రూణహత్యలు నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పిసిడెన్‌డిటి చట్టం ఆవశ్యకతపై విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తత్వం పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం కలెక్టర్ డిల్లీరావు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతిని అందజేశారు. స్పందన సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.యం సుహాసిని, డిఎల్ఎటిఒ డాక్టర్ ఉషారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి, హౌసింగ్ పీడీ రజిని కుమారి, సివిల్ సప్లై డిఎం జి.వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సేవలు సమన్వయ అధికారి డాక్టర్ నాయక్ పాల్గొన్నారు.

ఎస్‌సి నియోజకవర్గాలపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తిరువూరు సీటు ఖరారు కావడం జరిగి పోయాయి. మరోవైపు టిడిపి అభ్యర్థి ఇంకా ఖరారు కాలేదు. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆతృత నెలకొంది. ఈ సీటు కోసం టిడిపి నుండి ముగ్గురు ప్రయత్నిస్తున్నారు. టికెట్ కోసం తెలుగుదేశం పార్టీలో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న శావల దేవదత్‌తోపాటు రాజధాని అమరావతి ప్రాంత రైతు ఉద్యమంలో భాగస్వాములుగా ఉన్న కొలికపూడి శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. సిట్టింగ్ వైసిపి ఎంఎల్‌ఎ రక్షణ నిధి కూడా రేస్‌లో ఉన్నారు. వైసిపి నుండి టికెట్‌ను నిరాకరించడంతో రక్షణనిధి తీవ్ర సంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన వైసిపి నుంచి టిడిపిలోకి వెళ్లే అవకాశం ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన కూడా టిడిపి టికెట్ రేసులో ఉన్నట్లు సమాచారం. ఇక నందిగామ నియోజకవర్గంలో టిడిపి, వైసిపిలు తమ అభ్యర్థులను ప్రకటించ లేదు. వైసిపి నుండి సిట్టింగ్ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావుతోపాటు ఓ మహిళ నేత పేరు కూడా వినిపిస్తోంది. టిడిపి నుంచి మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యను అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ దఫా కూడా ఆమెకే టికెట్ ఖరారు కావచ్చని ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. ఆ పార్టీ పెద్దలు చంద్రబాబుతోపాటు లోకేష్ కూడా సౌమ్యను ఎంపిక చేసేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.P.NO.251 OF 2023

BETWEEN:
KAMMARI SRIRAM
... PETITIONER
TUMMALA SRI CHANDRIKA
And others
... RESPONDENTS

To
R-1 **TUMMALA SRI CHANDRIKA, W/o T. Venkata Durga Rao,** Aged about 48 years, Occ: Housewife, R/o H.No.29-165, Opp: Water Plant, Shiva Parvathi Nagar,Yennamalakuduru, Penamaluru, Krishna District-520 007

NOTICE

The Petitioners herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1988 and Rule 475 of A.P.M.V.Rules, 1989, R/w Section 140 (c) of A.P.M.V.Act, 1988 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Petition and the matter is posted to **04-03-2024 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]

Sd/- M.RAJ KUMAR,
Advocate, H.No.11-8-186/1193,
G4, V.G.Homes Apartments,
Sai Krishna Nagar Colony,
Road No.5, Saroornagar,
Hyderabad.

NAME CHANGE

I, SUGGALA VENKATESWAR RAO (Old Name) S/o Pullaiah, Resident of D.No. 7/37, Muslim Bazar, Sathupalli Road, Vissannapet - 521215, NTR District, A.P., I have changed my name as SUGGALA NAGA BHASKARA VENKATESWARA RAO (New Name) S/o Pullaiah, Hereafter my name is known as SUGGALA NAGA BHASKARA VENKATESWARA RAO (New Name), S/o PULLAIAH.

CHANGE OF NAME

I, **AYYAPU GAYATHRI,** (Old Name) W/o. **AYYAPU SUJANA SARADHI,** R/o. D.No. 31-68, West Ibrahimpatnam Village, Ibrahimpatnam Mandal, NTR District, have changed my name from **AYYAPU GAYATHRI** (Old Name) to **AYYAPU GAYATRI,** (New Name) Hereafter my name is known as **AYYAPU GAYATRI.**

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 74/2023 ఓ.యస్. నెం. 148/2009

మధ్యలో
పఠాన్ అల్లావుద్దీన్ ఖాన్ మరి యిద్దరు
... పిటీషనర్లు / వాదులు
ఎదిరి
(R.42) అబ్దుల్ హమీద్ బాషా, S/o లతీఫ్, Dr .No.9-63-56/1, విజయవాడ టౌన్, ఎన్‌టిఆర్ జిల్లా.
(R.55) లంకదాసు అప్పలస్వామి S/o రంగారావు, R/o సిద్ధార్థనగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
(R.56) దేవబత్తుని వాణిశ్రీ, W/o సుధాకర్, R/o రామనగర్, చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా.
(R.57) బోయపాటి యశోదా వర్ధని, D/o శివరామకృష్ణ, R/o కృష్ణలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
(R.69) మహమ్మద్ మున్వర్ S/o ఉస్మాన్, డోర్ నెం. 7-11-3, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు వ్యాజ్యములో మిమ్ము ప్రతివాదులుగా చేర్చుటకు గాను వేసిన పై పిటీషన్ నందు శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది. 14-2-2024నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాతేది ది.14-2-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(ఆదేశానుసారంగా)

ఇట్లు
బూదరాజు శశికిరణ్,
న్యాయవాది,
కొత్తపేట, చీరాల- **523151.**
బాపట్లజిల్లా, ఎ.పి.,
సెల్ : **92474 66776.**

గ్రామపంచాయతీ కార్యాలయము, గూడవల్లి

ఆర్.ఓ.సి. నెం. **96/2024,** తేది : **12-02-2024**

టెండరు నోటీసు

ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గూడవల్లి గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన పనులు వ్యక్తిగత కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు గూడవల్లి గ్రామపంచాయతీ కార్యాలయము నందు ది. 17-02-2024 ఉదయం 11-00 గం.ల నుండి 11-30 గం.ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు గం॥ 12-00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు పంచాయతీ కార్యదర్శి గారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును.

వ.నెం.	పనిపేరు	కాలము	టెండరు దరఖాస్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణ-29	1-4-2024 నుండి 31-03-2025 వరకు	ఒక్కొక్కరికి రూ.200 చొప్పున
2.	నీటి సరఫరా నిర్వహణ-3	1-4-2024 నుండి 31-03-2025 వరకు	
3.	వీధి దీపాల నిర్వహణ-2	1-4-2024 నుండి 31-03-2025 వరకు	

గమనిక : 1) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అనుభవము కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకోవచ్చును.

సం/- శ్రీమతి కె.సముద్రవేణి,
సర్పంచ్,
గ్రామపంచాయతీ, గూడవల్లి.

సం/- పంచాయతీ కార్యదర్శి
గూడవల్లి గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం - పెనమకూరు

టెండరు ప్రకటన

ఆర్‌ఓసినెం.**05/2024** తేది. **12-2-2024**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామ పంచాయతీ నందు 1-4-2024 నుండి 31-3-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై పని చేయుటకు ది. 19-2-2024వ తేదిన మధ్యాహ్నం 01-00 గ॥లకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 04-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	వీధులు శుభ్రపరుచుటకు 4 వ్యక్తుల సేవలు (స్వీపర్లు)	1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	ట్యాంక్ వాచర్ P.W.S. స్కీమ్ నిర్వహణ 1వ్యక్తి సేవలు (ఫిట్టర్)	"	రూ. 1000/-
3.	వీధి దీపములు రిపేర్లు స్విచ్ బోర్డు ఆపరేషన్ 1వ్యక్తి సేవలు (ఎలక్ట్రీషియన్)	"	రూ.1000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

శ్రీమతి ఎన్. గంగాభవాని
సర్పంచ్
గ్రామ పంచాయితీ, పెనమకూరు

సం// బి.సుభాష్‌కుమార్,
గ్రామ పంచాయితీ కార్యదర్శి
పెనమకూరు, తోట్లవల్లూరు (మం)

గ్రామ పంచాయతీ కార్యాలయం- కనకవల్లి

టెండరు ప్రకటన

ఆర్‌ఓసినెం.**1/2024** తేది. **12-2-2024**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, కనకవల్లి గ్రామ పంచాయతీ నందు 1-4-2024 నుండి 31-3-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై పని చేయుటకు ది. 20-2-2024వ తేదిన మధ్యాహ్నం 01-00 గ॥లకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 04-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	వీధులు శుభ్రపరుచుటకు 2 వ్యక్తుల సేవలు (స్వీపర్లు)	1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ. 1000/-
2.	ట్యాంక్ వాచర్ P.W.S. స్కీమ్ నిర్వహణ 1వ్యక్తి సేవలు (ఫిట్టర్)	"	రూ. 1000/-
3.	వీధి దీపములు రిపేర్లు స్విచ్ బోర్డు ఆపరేషన్ 1వ్యక్తి సేవలు (ఎలక్ట్రీషియన్)	"	రూ.1000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ శ్రీ పి.వి.నరసింహశర్మ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కనకవల్లి

సం// బి.సుభాష్‌కుమార్,
గ్రామ పంచాయితీ కార్యదర్శి
కనకవల్లి, తోట్లవల్లూరు (మం)

స్వచ్ఛ చల్లపల్లి దేశానికే ఆదర్శంగా నిలవాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్

ఘన, ద్రవ వనరుల నిర్వహణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లి దేశానికే ఆదర్శంగా నిలవాలని, ఆంధ్రప్రదేశ్లో చల్లపల్లి గ్రామం మరో అంబికాపూర్ కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుడితి రాజశేఖర్ అన్నారు. చల్లపల్లి తరిగోపుల ప్రాంగణంలోని డంపింగ్ యార్డ్ ఆవరణలో సోమవారం ఘన, ద్రవ వనరుల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా తొలుత స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, పద్మావతి దంపతులు, చల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావుల ఆధ్వర్యంలో ప్రముఖ పర్యావరణవేత్త రాష్ట్ర సలహాదారు వేలేరు శ్రీనివాసన్ పర్యవేక్షణలో తయారు చేసిన డ్రై వ్యర్థాల ద్వారా 60 రోజుల్లో కంపోస్టుని తయారు చేసే విధానాన్ని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు ప్రారంభించగా, వ్యర్థాల సేకరణ రిక్షాను కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రారంభించారు. వ్యర్థాల కటింగ్ యంత్రాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, డి పి ఓ నాగేశ్వర నాయక్ ప్రారంభించారు. అనంతరం డిపిఓ నాగేశ్వర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా నిర్విరామంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ పద్మావతి దంపతులను, చల్లపల్లి పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాదవేంద్రరావులను అభినందించారు. డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లిని తీర్చేదటానికి పూనుకోవటం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు ఇతర అధికారులు, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఆసరా చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ కైలే అనిల్కుమార్

ఆసరా చెక్కు అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో మహిళలకు చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగ వెంకటరమణ కుమారి, మండల అభివద్ధి అధికారి కొండేటి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజా, అగ్నిపర్రు గ్రామ సర్పంచ్ మణిరాజ్, మామిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, పాతూరి చంద్రపాల్, మైనేని కోటేశ్వరరావు మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ బ్యాలా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి : టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం వెంట్రుప్రగడ గ్రామం శివారు పులవర్తి గూడెం నుండి లక్ష్మీపురం, చెరువుకొమ్ము పెద దళితవాడ గ్రామంలో పల్లెబాట కార్యక్రమం పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హారతులు, పూల వర్షం గ్రామ పురవీధుల్లో డప్పులతో ఊరేగించారు. మాజీ ఎంపీపీ కూచిపూడి జ్యోతి కేకును కట్ చేసి హారతి ఇచ్చారు. వింజనంపాడు గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, గుండమునేని శ్రీనివాసరావు, కూచిపూడి సుబ్బయ్య, మసిముక్క రాంబాబు, గొర్రెపర్తి రవికుమార్, కలపాల కిషోర్ ,విజయబాబు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు సత్కారం

సర్పంచ్ను సన్మానిస్తున్న ఎంఎల్ఎ, అధికారులు

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి, కార్యదర్శి తాళ్లూరు వెంకటరమణలను గౌరవించడం మన సాంప్రదాయం అని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని గురజాడ గ్రంథాలయం వద్ద వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మంచిని పెంచడానికి అవార్డులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కిషోర్ బాబు, పమిడిముక్కల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసులు, సామాజిక కార్యకర్త జంపాను శ్రీనివాస్ గౌడ్, జంపాల పూర్ణిమ, తాడంకి సర్పంచి జంపాన ధనలక్ష్మి, కపిలేశ్వరం గ్రామ కార్యదర్శి విద్యాధర, లంకపల్లి గ్రామ కార్యదర్శి విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభంకానున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయంలో చక్రధరరావు వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలలో మొదటి రోజైన 13వ తేదీ మంగళవారం శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించుట, శ్రీ స్వామిని పెండ్లి కుమారుని చేయు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14వ తేదీ బుధవారం శేష వాహనముపై స్వామిని గ్రామోత్సవం నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి ఎదురుకోలు ఉత్సవం, దివ్య కళ్యాణ మహోత్సవాల అనంతరం నంది వాహనంపై గ్రామంలో ఊరేగిస్తామన్నారు. 15వ తేదీ గురువారం రాత్రి 8 గంటలకు స్వామివారి రథోత్సవం కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా టపాసులు, ప్రత్యేక కార్యక్రమాల నడుమ ఊరేగింపుగా నిర్వహిసా_తమన్నారు. 16వ తేదీ శుక్రవారం నాడు ఉదయం వసంతోత్సవం, అవభత స్థానోత్సవం, శ్రీ సుబ్రహ్మణ్య మాల దీక్ష విరమణ, పూర్ణాహుతి, చివరి రోజు అయిన 17వ తేదీ శనివారం సుబ్రహ్మణ్య హవనము, రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీ స్వామివారి పుష్పశయ్యాలంకత పర్యంక సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు చెప్పారు.

న్యాయమూర్తి షర్మిలకు నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా గతంలో పనిచేసి బదిలీపై కర్నూలు వెళ్లిన న్యాయమూర్తి డి. షర్మిల అనారోగ్య కారణాలతో శనివారం మరణించారు. గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు ఆవరణ వద్ద సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ గతంలో జడ్జిగా వీరు చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరివీధి వెంకయ్య, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాలపార్తి వెంకటరావు, అమర్తల సోమేశ్వరరావు, సీనియర్ న్యాయవాది కలపాల వెంకటరమణ, మరీదు తంబి,నీరజ, ప్రకాష్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆందోళన

ఆందోళన నిర్వహిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి హనుమాన్జంక్షన్: బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో ప్రజలకు తాగునీరందించే జలజీవన్ మిషన్ పథకాన్ని సరిగా అమలు చేయక పోవడంతో ఇబ్బందులెదుర్కొంటున్న గ్రామసులతో పాటు సర్పంచ్, వైస్ ఎంపీపీ తదితర ప్రజాప్రతినిధులు ఆందోళన చేపట్టారు. పెరికీడుకు చెందిన ప్రజాప్రతి నిధులు సోమవారం సాయంత్రం రోడ్డుకు అడ్డుగా జెసీబీ ట్రాక్టరును నిలిపివేసి నిరసన చేపట్టారు. జలజీవన్ ద్వారా తాగునీరందించేందుకు ఏర్పాటు చేసిన పైపులైను లీకులతో నాణ్యతా ప్రమాణాలు కూడా పాటించక పోవడంతో గత కొంతకాలంగా తాగునీరందక ఇబ్బందులెరుర్కొంటున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపులైను నిర్మాణంలో కూడా సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో చాలా చోట్ల నీరు లీకవుతోందని సర్పంచ్ జాన్ ప్రకాష్ తెలిపారు. ఈ విషయమై వైస్ ఎంపీపీ పండు రాణితో కలిసి చాలాసార్లు అరబ్ల్యుఎస్ సూపరిండెంట్ ఇంజనీర్ దృష్టికి సమస్య పరిష్కరించాలని కోరినా పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తప్పని పరిస్థితుల్లో ప్రధాన రహదారిని దిగ్బంధం చేయాల్సి వచ్చిందని పండు నాగార్జున, వెలగపల్లి ప్రదీప్ నక్కా పవన్,తదితర గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోని వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులకే సరిగా సమాధానం కూడా చెప్పని అధికారులు సామాన్యులకు సేవలం దిస్తారా అంటూ ప్రశ్నించారు. అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే రహదారి దిగ్బంధనం చేయడంతో రహదారి ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బం దులెదుర్కొన్నారు. హనుమాన్జంక్షన్ ఎస్సై జనార్ధన్ తన సిబ్బందితో రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. తాగునీటి సమస్యను తక్షణం పరిష్కరిం చపోతే ఆందోళన ఉదతం చేస్తామని గ్రామస్తులు అధికారులను హెచ్చరించారు.

భూ సమస్యలను పరిష్కరించండి

- సిఎంను కోరిన ఎంఎల్ఎ వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విన్నవించినట్లు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు. సోమవారం వంశీ ముఖ్యమంత్రికి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయనకు వివరించి పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా కేసరపల్లి గ్రామంలోని అయిదు లేఅవుట్లకు ఉన్న రహదారి సమస్యను పరిష్కరిస్తూ మూడు కోట్ల రూపాయల నిధులతో కేసరపల్లి గ్రామం నుండి ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి అంగీకరించారని తెలిపారు. అదేవిధంగా గన్నవరం నియోజకవర్గంలో అనేక ప్రధాన సమస్యలను సీఎం దష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఉంగుటూరు, మల్లవల్లి, గన్నవరం ఏరియాలో భూ సమస్యల పరిష్కారానికి సహకరించాలని తద్వారా ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని సీఎంకు ఆయన వివరించారు. దానికి జగన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి హనుమాన్జంక్షన్ : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా పోలిగ్ కేంద్రాల వద్ద మౌలికవసతులు, బందోబస్తు తదితర విషయాలపై గ్రామీణప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు డీఎస్పీ జయసూర్య తెలిపారు. బాపులపాడు మండలం బొమ్ములూరు, కొయ్యూరు గ్రామాల్లోని ఎంపీపీ స్కూళ్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతో పాటు పరిసరాలను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో పోలింగ్ జరిగే అవరణ, ప్రహరీగోడ, ఓటింగ్ వచ్చే వారి వాహనాల పార్కింగ్కు తగిన ఏర్పాట్లు, తదితర విషయాలను పరిశీలించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సీఐ నరసింహ మూర్తికి సూచించారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : ఉప్పలూరు ఆర్సిఎం స్కూల్లో వెంగళ సీతారామయ్య రాఘవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు డాక్టర్ వెంగళ శివశంకర్రావు, సత్యనారాయణమ్మ ఉప్పలూరు ఆర్సిఎం స్కూల్లో సుమారు వందమంది విద్యార్థినీ విద్యార్థులకు బోజనం ప్లేట్స్, వాటర్ బాటిల్స్ ఇచ్చారు. పిహెచ్ సి మాజీ చైర్మన్ పడవల మధుసూదన రావు, గ్రామ ఉపసర్పంచ్ బొడ్డు నాగమల్లేశ్వరరావు, బండారు మురళి, బిట్రా అశోక్, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయం దగ్గర పెనమలూరు నియోజకవర్గ దళిత గర్జన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బోడె ప్రసాద్, అమరావతి పరిరక్షణ సమితి కే శ్రీనివాసరావు, ఎమ్మెస్ రాజు మహాసేన రాజేష్, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు అణిచివేతకు గురవు తున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం లో ఎక్కడా పక్కా రోడ్లు వేయ లేదని, యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోయిందన్నారు. కంకిపాడు మండల మాజీ ఎంపీపీ దేవినేని రాజా, తుమ్మలపల్లి హరికష్ణ పెనమలూరు మండల టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ పాల్గొన్నారు

శివపార్వతి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-చల్లపల్లి : శివపార్వతిదేవి ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని, వృత్తిని దైవంగా భావించేవారని మండల విద్యాధికారులు జి ఎన్ బి గోపాల్, పరిసే వెంకటేశ్వరరావులు అన్నారు. మండల పరిధిలోని పాగోలు ఎంపీయుపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన శివ పార్వతి అభినందన సభ రామానగరంలోని రాణి భవానీ దేవి కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతే పల్లి దాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు ఆమె చేసిన సేవలను కొనియాడారు. అడపా గురవయ్య, శర్మ ఆకుల సాంబ శివరావు అడపా రాజారావు యూనియన్ నాయకులు పాల్గొన్నారు

16న సమ్మె, బంద్‌ను జయప్రదం చేయండి

రైతు, కార్మిక సంఘాల పిలుపు

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె - గ్రామీణ బంద్‌లను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సమ్మె, బంద్‌పై ప్రజా సంఘాలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.వి.ఆంజనేయులు, ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసం చేసిందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చిందన్నారు. రవాణా రంగంలో డ్రైవర్లకు నష్టదాయకమైన హిట్ అండ్ రన్ కేసును రద్దు చేయాలని, కాంట్రాక్టు వర్కర్లందరికీ కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదాను నిరాకరించి రాష్ట్ర ప్రజలను మోసగించిందన్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. కష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి ద్రోహం తలపెట్టిందని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తోందని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ, దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందన్నారు. ఈసమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో కరపత్రాలు పంపిణీ

పెనుగంచిప్రోలు: ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రామంలో పాత సినిమా హాల్ సెంటర్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వల్లపు దాసు, గురవయ్య, సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పిడిమర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం అన్నసమారాధన కార్యక్రమాన్ని కళ్లే లలిత పేరు మీద

ప్రతినెలా 12వ తేదీన నిర్వహిస్తున్నామని కళ్లే లలిత ట్రస్ట్ డైరక్టర్లు చెప్పారు. సోమవారం అజిత్ సింగ్‌నగర్‌లోని కళ్లే లలిత వీధిలో పేదలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు సీతా మహాలక్ష్మి, జయదుర్గలు, మేఘవాణి, అధ్యక్షులు నాగేశ్వరరావు, ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్, జి.ధ్రువన్ పాల్గొన్నారు.

వెంకటరమణకు సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: నేటి తరం జర్నలిస్టులకు సీనియర్ జర్నలిస్టు, రచయిత యేమినేని వెంకటరమణ ఆదర్శమని

ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వార్తా ప్రభ దినపత్రిక సంపాదకులు వీర్ల శ్రీరామ్‌యాదవ్ అన్నారు. ఆదివారం జరిగిన శ్రీ కృష్ణ దేవరాయలు, యోగి వేమన జయంతి ఉత్సవాల్లో సామాజిక సేవా సామ్రాట్ పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం రమణయ్య కూల్ డ్రిక్స్ సెంటర్లో వెంకటరమణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, పసుపులేటి చైతన్య, నాగోతి శ్రీనివాసరావు, ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 48వ డివిజన్‌లో ఉప్పలపాటి రామచంద్రరాజు వీధిలో సుమారు 7లక్షల 40 వేలు రూపాయల వ్యయంతో జరిగే అభివృద్ధి పనులకు సోమవారం

కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 48వ డివజన్ ఇంచార్జి అత్తులూరి పెద్దబాబు, డివిజన్ ప్రెసిడెంట్ పిళ్లా సూరిబాబు (జగ్గూ), తొత్తడి వరలక్ష్మి, బాయన అమర్‌నాథ్, రామారావు, దుర్గారావు పాల్గొన్నారు.

18న మల్లేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ట

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపైన నూతనంగా నిర్మించిన శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 18వ తేదీన జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు సోమవారం తెలిపారు. దుర్గగుడి దేవస్థానం వైదిక కమిటీ వారు సూచించిన మేరకు ఈనెల 14వ తేదీ బుధవారం నుండి 18వ తేదీ ఆదివారం వరకు శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయం పునరుద్ధరణ, నూతన ధ్వజస్తంభ సహిత స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ఠ మరియు కుంభాభిషేకం నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రేపు లిటిల్ బ్రైన్స్‌లో సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని సిద్దార్థ నగర్ నందు గల లిటిల్ బ్రైన్స్ స్కూల్ నందు ఈ నెల 14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు స్కూల్ డైరెక్టర్, ప్రముఖ విద్యా వేత్త ముక్తేవి ఫణి ప్రసాద్ తెలిపారు. సిద్ధార్థ నగర్లోని స్కూల్ నందు సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యనందించే లిటిల్ బ్రైన్స్ స్కూల్ వారు నూతన సంవత్సరంలో పాఠశాలలో చేరబోయే పిల్లలకు వసంతపంచమి రోజున బుధవారం ఉదయం 8.30 గంటలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లు నమోదు చేసుకునేందుకు పాఠశాలలోగానీ, 9515111525, 7075495975 నెంబర్లకుగానీ సంప్రదించాలని కోరారు.

కృష్ణాజలాల సమస్యను పరిష్కరించాలి

అమరావతి రైతు జెఎసి కన్వీనర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలో నెలకొన్న కృష్ణాజలాల సరఫరా సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 15 నుండి నీటి సత్యాగ్రహ పాదయాత్ర చేపడతామని అమరావతి రైతు జేఏసీ కన్వీనర్ కొలికపూడి శ్రీనివాసరావు హెచ్చరించారు. చీమలపాడు మెయిన్ సెంటర్‌లోని మ్యాంగో మార్కెట్ యార్డులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎ.కొండూరు మండలంలో ప్రజలు తాగే నీటిలో ఫ్లోరైడ్ సిలికా శాతం ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని, ఇప్పటికే వందలాది మంది మత్యువాత పడ్డారని చెప్పారు. గత టిడిపి హయాంలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేశామన్నారు. వైసిపి హయాంలో ఒక సంవత్సర కాలంగా ట్యాంకర్ల ద్వారా కృష్ణా జలాలు సరఫరా చేస్తున్నారని, గత 15 రోజులుగా కాంట్రాక్టర్‌కు పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించకపోవడంతో సరఫరా నిలిపివేశారని, దీంతో ప్రజలు కలుషిత నీటిని తాగి అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు గుక్కెడు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతుంటే విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్, తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్ హడావుడిగా

సమావేశంలో మాట్లాడుతున్న కొలికపూడి శ్రీనివాసరావు

గంపలగూడెం మండలం వినగడప బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, మండల కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిడిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

14న సరస్వతీ దేవిగా దుర్గమ్మ దర్శనం

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఈ నెల 14వ తేదీ బుధవారం 'శ్రీ పంచమి' శ్రీ సరస్వతీ అమ్మవారి జన్మదినం సందర్భంగా సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం ఇవ్వనున్నారు. శ్రీ పంచమి సందర్భంగా దుర్గమ్మను దర్శించుకునేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉచిత దర్శనం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం వరకు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. తమ పాఠశాల, కళాశాలల గుర్తింపు కార్డులతో, యూనిఫారమ్ ధరించి దర్శనానికి రావాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు కనకదుర్గా నగర్ నుండి అర్జునవీధి గుండా మహామండపం నందు ఉచిత క్యూ లైన్లు ద్వారా ముఖ మండపం దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దర్శనం అనంతరం విద్యార్థులకు ఒక కలము, శ్రీ అమ్మవారి (ప్యాకెట్ సైజు) ఫొటో, రక్షాకంకణం, కుంకుమ ప్రసాదం ఇవ్వనున్నట్లు ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు.

కృష్ణా వర్సిటీ హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకొని ముందుకు సాగాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే కష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్ బాల్

పోటీలు సోమవారం ఆ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో శేషయ్య మాట్లాడుతూ గెలుపు ఓటమిలకు అతీతంగా విద్యార్థులందరూ పోటీలకు హాజరుకావాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ కేబీఎన్ కళాశాల 58 సంవత్సరాలుగా క్రీడా రంగంలో మంచి గుర్తింపు పొందిన క్రీడాకారులను తయారు చేసిందన్నారు. కార్యక్రమాన్ని కళాశాల క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావు నిర్వహించారు. మొదట నాకౌట్ పద్ధతిలో పోటీలు జరిగాయి. డీఏఆర్ కళాశాల (నూజివీడు) డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (మైలవరం) మీద 10-2 గోల్స్‌తో విజయం సాధించి లీగ్ టోర్నమెంట్‌లోకి ప్రవేశించారు. రెండవ నాకౌంట్లో కేబీఎన్ పీబీ సిద్ధార్థ మీద 26-8 స్కోర్‌తో విజయం సాధించి లీగులోకి ప్రవేశించింది. లీగ్ పోటీలలో మొదటగా కేబీఎన్ కళాశాల ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలపై 26-6 ఆధిక్యత సాధించింది. డీఏఆర్ కళాశాల వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (నున్న) మీద 19-10 విజయం సాధించింది. మంగళవారం మిగిలిన లీగ్ పోటీలు నిర్వహించి విజయం సాధించిన వారికి బహుమతులను అందించనున్నారు.

సభలో మాట్లాడుతున్న కెబిఎన్ కళాశాల అధ్యక్షులు శేషయ్య

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.